హదీసు 15 الحديث

# అతిథి మరియు పొరుగు వారి హక్కు

عَنْ أَبِي هُرَيْرَةَ (رضي الله عنه) عَنْ رَسُولِ اللَّهِ (ﷺ) قَالَ: "مَنْ كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيَقُلْ خَيْرًا أَوْ لِيَصْمُتْ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيُكْرِمْ جَارَهُ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ فَلْيُكْرِمْ ضَيْفَهُ".

رَوَاهُ الْبُخَارِيُّ [رقم:٦٤٧٥]، وَمُسْلِمٌ [رقم:٤٧].

## పదాల విశ్లేషణ

مَنْ كَانَ يُؤْمِنُ
'మన్ కాన యుఅ్మిను' :
పరిపూర్ణమైన ఈమాన్ గల వ్యక్తి.

بِاللَّه 'బిల్లాహి' :
అల్లాహ్ పై.

اَلْيَوْمِ الْآخِرِ 'అల్ యౌమిల్ ఆఖిరి' :
ప్రళయ దినం.

خَيْرًا 'ఖైరన్' :
మంచి, మేలు.

صَمَتَ 'సమత' :
(క్రియ) : మౌనం పాటించాడు.

يُكْرِمُ 'యుక్రిము' :
(క్రియ) : అతిథిని గౌరవిస్తున్నాడు.

اَلْكَرَمُ 'అల్ కరము':
(అధిక దానముచేయుట)
భాషా పరంగా అర్ధం: సంబంధిత వ్యక్తి గుణాల్లో తనకంటే ఉన్నతంగా వుండేవాడు.
జాతీయపరంగా : ఇబ్నె ఖయ్యిమ్ (రహి) గారు చెబుతున్నారు: దానవుడు, అవసరమైన గల వారికి ఖర్చు పెట్టేవాడు.

اَلْجَارُ 'అల్ జార్' :
పొరుగు వాడు.

اَلضَّيْفُ 'అజ్జయిఫు' :
అతిథి, జాతి వారి వద్దకు వచ్చిదిగేవాడు అ తను ధనవంతుడైన పేదవాడైన సమానమే.

## అనువాదం

హజ్రత్ అబూ హురైరా (رضي الله عنه) కథనం: దైవ ప్రవక్త (صلى الله عليه وسلم) ఇలా ప్రభోదించారు: "ఎవరైతే అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వాసిస్తారో వారు పలికితే మంచిమాటే పలకాలి లేదా మౌనం వహించాలి. మరి ఎవరైతే అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వాసిస్తారో వారు తమ పొరుగు వారిని గౌరవించాలి. మరి ఎవరైతే అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వాసిస్తారో వారు తమ అతిథితో మర్యాదగా మెలగాలి".

---

పుస్తక సూచనలు

**బుఖారీ- 6475, ముస్లిం- 47 :**
తెలుగు రియాజుస్సాలిహీన్ 1- పేజి 893, హ706.
(సహీహ్ బుఖారీ, సంస్కార ప్రకరణం , సహీహ్ ముస్లిం, విశ్వాస ప్రకరణం )

## హదీసు ప్రయోజనాలు

1. అల్లాహ్‌పై ప్రళయదినముపై **'ఈమాన్'** (విశ్వాసం) **'వాజిబ్'** తప్పని సరి.
2. నోటి ద్వారా వచ్చే విపత్తుల నుండి దూరంగా వుండాలి.
3. మాటలో మంచి గుణం లేదు. ఉదా: అనవసరమైె మాట. దానికంటే మౌనం వహించడం ఉత్తమం. దీనికి ఆధారం ప్రవక్త (ﷺ) వాక్కు: "పలికితే మంచిమాటే పలకాలి లేదా మౌనం వహించాలి".
4. అతిధి మరియు పొరుగు వారిని గౌరవించుటకు ప్రోత్సాహించబడింది.
5. అతిధ్యం అనేది అందరికీ (బయట నుంచి వచ్చిన వారికినూ, ఊరిలో వున్నవారికి కూడా) వర్తిస్తుంది. దీనికి ఆధారం: **"అతిధితో మర్యాదగా మెలగాలి."**
6. పరిహాసం 'ముస్తహబ్'మంచిదే సందర్భానుసారం అవసరమైనప్పుడు. ఎందుకంటే అది కూడ **'ఖైర్'** లోనిదే.
7. 'ఈమాన్'కి సంబంధిచిన ఆచరణాలు కొన్నిసార్లు అల్లాహ్ యొక్క హక్కులతో కూడి యుంటాయి. దీని ఆధారం: **"పలికితే మంచిమాటే పలకాలి లేదా మౌనం వహించాలి". మరి కొన్నిసార్లు దాసుల హక్కులతో కూడియుంటాయి. దీని ఆధారం: "తమ పొరుగు వారిని గౌరవించాలి" , "తమ అతిధితో మర్యాదగా మెలగాలి".**
8. ఈ లక్షణాలన్నీ **'ఈమాన్'** యొక్క భాగాలు. ఇంకా ఉన్నతమైన సంస్కారాలు.
9. ఆచరణలు **'ఈమాన్'** అనే పదములో ఇమిడివున్నాయి.
10. **'ఈమాన్'** పెరుగుతూ తరుగుతూ వుంటుంది.